


# ప్రజాజ్యోతి


ఖమ్మం

గురువారం 11-4-2024 పేజీలు : 6


## ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు

**రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 10, ప్రజాజ్యోతి :**



ముస్లిం సోదర సోదరీమణులందరికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను రాష్ట్రంలోని ముస్లింలందరూ ఆనందంగా జరుపుకుని అల్లా దీవెనలను అందుకోవాలని ఆకాంక్షించారు, నెల రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# చికెన్@320



**ట్రిపుల్ సెంచరీ దాటిన కోడిమాంసం**

**మండుతున్న ఎండలు.. మృత్యువాతపడుతున్న కోళ్లు**

**సామాన్యులకు అందని నాటుకోళ్లు**

**భారీ ధరలతో సామాన్యులు సతమతం**

సాధారణంగా ఎండ కాలంలో చికెన్ ధరలు తగ్గుతాయి. కానీ ఈసారి కోడి మాంసం ధరల పెరుగుదల చికెన్ ప్రియులకు షాకిస్తున్నాయి. ఊహించని విధంగా పెరుగుతున్న ధరలు నాన్‌వెజ్ లవర్స్‌ను కలవరపెడుతున్నాయి. కిలో 320కి చేరింది. పెరిగిన ధరలతో పేదలు, సామాన్యులు చికెన్ కొనలేని పరిస్థితి ఏర్పడుతోంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో మనుషులకే కాదు ఇతర జీవులకూ ఇబ్బందిగా మారుతోంది. బ్రాయిలర్ కోళ్లు, నాటుకోళ్లు ఎండ వేడిని తట్టుకోలేక ఎక్కడికక్కడ చనిపోతుండడంతో డిమాండ్‌కు సరిపడా ఉత్పత్తి లేక చికెన్ రేటు అమాంతం పెరుగుతోంది. గత నెల రోజులుగా రంజాన్ సీజన్ కూడా నడుస్తుండడంతో చికెన్ డిమాండ్ కూడా సాధారణం కంటే ఎక్కువే ఉంది. ఇదిలా ఉంటే ఎండల తీవ్రతకు కోడి పిల్లలు చనిపోతాయని కొందరు పౌల్ట్రీషెడ్ల నిర్వాహకులు ఈ రెండు మూడు నెలలు కోళ్ల పెంపకాన్ని నిలిపేస్తారు. ఎండకాలం సీజన్‌లో కనీసం రెండు బ్యాచ్‌ల కోళ్లను పెంచకుండా వదిలేస్తారు. సాధారణంగా సమ్మర్‌లోచికెన్ ధర తక్కువే ఉంటుందని, లాభాలు కూడా అంతంతే అని బ్యాచ్‌లు పెంచరు. కోడి పిల్లలు చనిపోతే పెట్టుబడి మీద పడుతుందనే కారణంతోనూ బ్యాచ్‌లు వదిలేస్తారు. అయితే ఈసారి అనూహ్యంగా ఉత్పత్తి బాగా పడిపోయి ధర పెరుగుతోంది. ఓ వైపు పెళ్లిళ్ల సీజన్, మరో వైపు రంజాన్ పండగ ఉండటంతో చికెన్‌కు డిమాండ్ పెరిగింది. అందుకు తగ్గట్టు ఉత్పత్తి లేకే కోడి మాంసం ధర కొండెక్కింది. ప్రస్తుతం కిలో చికెన్ ట్రిపుల్ సెంచరీ దాటింది. మార్చి 18న కిలో స్కిన్‌లెస చికెన్ రూ.208 ఉంటే.. నేడు రూ.320కి చేరింది. 22 రోజుల్లోనే కిలో చికెన్‌పై రూ.112 పెరిగింది. దీంతో రెండు కిలోలు కొనేవారు కిలో, అర కిలో, పావు కిలోతో సరిపెట్టుకుంటున్నారు.

## త్రాగునీరు ధాన్యం కొనుగోలు ఇతర మౌలిక వసతులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 10 ప్రజాజ్యోతి** త్రాగునీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలని, ప్రజలకు ఎక్కడా, ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళిక, ధాన్యం కొనుగోలు, పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనపై, వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నూతన జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, వేసవికాలం పూర్తి చేసుకోని వర్షాలు వచ్చేవరకు త్రాగునీటి సరఫరా అంశంపై అప్రమత్తంగా ఉండాలని, క్షేత్ర స్థాయిలో త్రాగునీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. వార్తా పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియాలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళిక, నీటి సరఫరాలో ఎదురవుతున్న

మిగతా 2లో...

## డిప్యూటీ సీఎం భట్టి రంజాన్ శుభాకాంక్షలు

**రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో సుఖసంతోషాలతో జరుపుకోవాలి**



**మధిర ఏప్రిల్ 10 ప్రజాజ్యోతి** ముస్లిం సోదరులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులు అల్లా దీవెనలు నిండుగా అందుకోవాలని ఆకాంక్షించారు. మతసామరస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు నిదర్శనం అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, దయ, సోదర భావం ఐక్యతను పెంపొందిస్తాయి అని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

### రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ప్రధాని మోడీ

## మూడోసారి అధికారం చేపట్టటం ఖాయం

**తాండ్ర వినోద్ రావు**



**వైరా, ఏప్రిల్ 10 ( ప్రజా జ్యోతి ):** ఎన్నికల ప్రచార పర్వంలో దూసుకుపోతున్న బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు బుధవారం వైరా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి ప్రజలను కలుసుకున్నారు. వారి విజయాన్ని ఆకాంక్షిస్తూ ప్రముఖ వైద్యులు, శ్రీ రక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (జీవీ)...

మిగతా 7లో...

# త్రాగునీరు ధాన్యం కొనుగోలు ఇతర మౌలిక వసతుల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి




**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 10 ప్రజాజ్యోతి** త్రాగునీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలని, ప్రజలకు ఎక్కడా, ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళిక, ధాన్యం కొనుగోలు, పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనపై, వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నూతన జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, వేసవికాలం పూర్తి చేసుకొని వర్షాలు వచ్చేవరకు త్రాగునీటి సరఫరా అంశంపై అప్రమత్తంగా ఉండాలని, క్షేత్ర స్థాయిలో త్రాగునీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. వార్తా పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియాలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళిక, నీటి సరఫరాలో ఎదురవుతున్న సమస్యలు, వాటిని పరిష్కరించేందుకు తీసుకుంటున్న చర్యలు, నీటి పునరుద్దరణ వివరాలు తెలియజేయాలని అన్నారు. త్రాగునీటి సంబంధించి ప్రజలు ఎక్కడ ఆందోళనలు చేయాల్సిన అవసరం లేకుండా చూసుకోవాలని సీఎస్ తెలిపారు.ద

వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్దంగా ఉన్నామని, ఇటీవల సామాజిక మాధ్యమాల్లో, వార్తా పత్రికలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందుల గురించి వచ్చిన అంశాలను, వాటికి గల కారణాలను, ఆ సమస్యలను పరిష్కరించిన తీరు వివరాలను సీఎస్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి జిల్లాలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకమైన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, క్షేత్ర స్థాయిలో వచ్చే ఇబ్బందులను పరిష్కరించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని, తాగునీటి సరఫరాకు సంబంధించి క్షేత్రస్థాయి నుంచి రెగ్యులర్ ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని అన్నారు. పట్టణాలలో ఏర్పడిన నూతన కాలనీలు, టెయిల్ ఎండ్ ప్రాంతాలకు త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని, పట్టణాలలో, గ్రామాలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా సప్లిమెంట్ చేయాలని సిఎస్ పేర్కొన్నారు. రానున్న రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో త్రాగునీటి సరఫరా లో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గుర్తించి, వాటిని సత్వరం పరిష్కరించే విధంగా చూడాలని, త్రాగునీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షించాలని సీఎస్ పేర్కొన్నారు. వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని, సిఎంఆర్ రా రైస్ డెలివరీ పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు అంశాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధర పై పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలు అంశంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే త్వరితగతిన సంబంధిత రైతుకు చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలకు కనీస మౌళిక సదుపాయాల కల్పన పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. త్రాగునీటి సౌకర్యం, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకుని రావడం, అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదుల మైనర్ మేజర్ మరమ్మత్తులు, తరగతి గదులకు విద్యుత్ సౌకర్యం కల్పన వంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలలో మౌళిక వస్తువుల కల్పనకు ప్రతి మండలంలో పనుల పర్యవేక్షణకు ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ నియమించాలని, పాఠశాలలో మౌళిక వసతుల కల్పన కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి పాఠశాలలో అవసరమైన పనులు పాఠశాలలు పునః ప్రారంభం అయ్యే ముందే పూర్తి చేయాలని సీఎస్ సూచించారు. వడదెబ్బ తగిలిన వారికి అవసరమైన ప్రథమ చికిత్స సత్వరమే అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, ఉపాధి హామీ పనులను ఉదయం పూట నిర్వహించాలని, ఉపాధి హామీ పనుల నిర్వహణ సమయంలో కార్మికులకు అవసరమైన మీరు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అన్నారు. వడ గాల్పులు వీస్తున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, అత్యవసరం ఉంటేనే ప్రజలు బయటకు రావాలని, బయటకు వస్తే అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, వడ గాల్పులు గురైన వ్యక్తులకు వెంటనే అవసరమైన ప్రథమ చికిత్స చేసి సమీప ఆసుపత్రికి తీసుకుని వెళ్లాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, మిషన్ భగీరథ సిఇ శ్రీనివాస్, ట్రాన్స్ కో ఎస్ఇ సురేందర్, డిఆర్డిఓ సన్యాసయ్య, జడ్పి సిఇఓ వినోద్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. మాలతీ, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, సిపిఓ శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, సివిల్ సప్లయ్స్ డి ఎమ్ శ్రీలత, డిఇఓ సోమశేఖరశర్మ, ఇరిగేషన్, మిషన్ భగీరథ, మున్సిపల్ ఇఇలు మంగళంపూడి వెంకటేశ్వర్లు, పుష్పలత, కృష్ణ లాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే రాగమయి



**కల్లూరు ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి):** రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) పండుగను గురువారం జరుపుకోనున్న సందర్భంగా ముస్లింలందరికి ఎమ్మెల్యే రాగమయి బుధవారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు.నెల రోజులు ఎంతో నిష్ఠ తో ఉపవాసాలు ఉండి. పవిత్రంగా జరుపుకునే పండుగ ఇదని పేర్కొన్నారు.సహనం,త్యాగం, జాలి,దయ, సేవాగుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలనే దృఢ సంకల్పంతో పిల్లలు,యువతకు దిశా నిర్దేశం చేసిన మాసం ఇదని తెలిపారు.మహమ్మద్ ప్రవక్త ఆదేశానుసారం అనాది నుంచి నేటి వరకు ఫిత్రా పేరిట ఆహారం,వస్త్రాలు,నగదు రూపంలో పేదలకు సాయం చేస్తూ వస్తోన్న సంప్రదాయం ఎంతో గొప్పదని ఎమ్మెల్యే రాగమయి అన్నారు.అంతటా ఈద్గాలు,మసీదులలో ప్రత్యేక ప్రార్థనల నడుమ రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని,ఈద్ ముబారక్ ఆత్మీయ శుభాకాంక్షలతో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



కల్లూరు ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి): రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) పండుగను గురువారం జరుపుకోనున్న సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న ముస్లిం సోదరులందరికీ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శుభాకాంక్షలు తెలిపారు.నెల రోజులు ఎంతో నిష్ఠ తో ఉపవాస ప్రార్థనలు చేసి పవిత్రంగా జరుపుకునే ఈద్ ఇదని పేర్కొన్నారు.సహనం,త్యాగం, జాలి,దయ,సేవాగుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలనే దృఢ సంకల్పంతో పిల్లలు,యువతకు దిశా నిర్దేశం చేసిన రంజాన్ నెల ఇదని తెలిపారు.మహమ్మద్ ప్రవక్త ఆదేశానుసారం అనాది నుంచి నేటి వరకు ఫిత్రా పేరిట ఆహారం,వస్త్రాలు,నగదు రూపంలో పేదలకు సాయం చేస్తూ వస్తోన్న సంప్రదాయం ఎంతో గొప్పదని మాజీ ఎమ్మెల్యే సండ్ర అన్నారు.అంతటా ఈద్గాలు,మసీదులలో ప్రత్యేక ప్రార్థనల నడుమ రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని,ఈద్ ముబారక్ ఆత్మీయ శుభాకాంక్షలతో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను రీ షెడ్యూల్ చేయాలి

**టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు**




**ఖమ్మం ఏప్రిల్ 10 ప్రజాజ్యోతి** టి జి ఓ భవన్లో టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు %+ూ% ఖమ్మం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో ప్రెస్మీట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ...మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉంది కాబట్టి ఉద్యోగుల సమస్యలపై తీసుకున్న కార్యాచరణ కొంత వేగం తగ్గింది. తప్ప సమస్యలపై తమ ప్రాతినిధ్యం నిరంతరం కొనసాగుతుంది అని తెలియజేశారు. ఉద్యోగుల సమస్యలపై నిన్నటిదాకా నాయకులు గా చలామణి అయిన వారు తమ స్వార్థ ప్రయోజనాలకు వాడుకుని ఉద్యోగుల సమస్యలను గాలికి వదిలేసి నేడు మాట్లాడుతుండటం సిగ్గుచేటు అని తెలిపారు. బకాయిపడిన డిఏలు 1 -7- 2022 నాటికి 6,40,000 మంది ఉద్యోగులకు 2500 కోట్లు రెండవ డి ఏ 01-01-2023 నాటికి 1800 వందల కోట్లు 1 -7 - 2023 నాటికి 1100 కోట్లు మొత్తం 5400 కోట్లు ఉద్యోగులకు అందాలని ....నాలుగవ డిఏ పిఆర్సి లో కలుస్తుంది.. కాబట్టి వీటన్నింటినీ దశలవారీగా ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత సాధించుకుంటామని తెలిపారు. ముఖ్యంగా నగదుతో సంబంధంలేని సమస్యలు చాలా ఉన్నాయి. మొదటిది 317 జీవో అందులో భార్యాభర్తలు తల ఒకచోట పనిచేస్తూ ఉన్నారు.. కనీస మానవత్వం లేకుండా 317 జీవోతో ప్రభావితం అయిన ఉద్యోగులకు కౌన్సిలింగ్ కూడా నిర్వహించకుండా ఎక్కడో సంగారెడ్డి వారిని భద్రాచలంలో... సత్తుపల్లిలో అత్యంత దూరంగా పోస్టింగ్లు ఇవ్వడం తో వారి మనోవేదన అరణ్య రోదన అయింది.ఈ విషయమై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి సమస్యలు అన్నీ కూడా వివరించడం జరిగింది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఏపీ నుండి 10 సంవత్సరాల తర్వాత నాలుగో తరగతి ఉద్యోగులను తెలంగాణకు తీసుకువచ్చిన ఘనత ప్రస్తుత టీజీవో నాయకత్వానికి చెందుతుంది. కాబట్టి ఉద్యోగులను అవమానించడం అనేది గత పది సంవత్సరాలుగా చూసాము ఆ పరిస్థితులు మారడం కోసం ఉద్యోగుల ఆత్మ గౌరవం కాపాడటం కోసం ప్రస్తుత ఉద్యోగ సంఘాల నాయకత్వం పనిచేస్తుంది. అని తెలిపారు.. వైద్య ఆరోగ్య శాఖకు చెందిన 142 జీవోను పున సమీక్షించాలి అని మధ్యంతర భృతిని ఐదు శాతం నుండి 20 శాతం వరకు పెంచాలి అని... ఎన్నికల కోడ్ ముగియగానే సాధారణ బదిలీలను కౌన్సిలింగ్ పద్ధతిలో నిర్వహించాలని ...జిల్లాస్థాయి డివిజన్ స్థాయి.... మండల స్థాయి అధికారుల పట్ల అవమానకరంగా అనుచితంగా ప్రవర్తిస్తున్న కొంతమంది జిల్లా కలెక్టర్ల పైన తగు చర్యలు తీసుకోవాలి అని 20 24 మార్చి 31వ తేదీ లోపు పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులు రీ షెడ్యూల్ చేయాలి అని.. %+ూ% రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు గారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఓ మహిళా నాయకురాలు సుధారాణి విజయలక్ష్మి డిపి గణేష్ సతీష్ మోదుగు వెంకటేశ్వర్లు పి వీరస్వామి ఎన్.వి.కృష్ణారావు పుష్ప రాజ్ వి రమేష్ సంజీవరెడ్డి నాగేశ్వరరావు రమణ మరియు టీఎన్జీవో నాయకులు కొణిదల శ్రీనివాసరావు గుంటుపల్లి శ్రీనివాసరావు గంగవరపు బాలకృష్ణ జైపాల్ దుర్గాప్రసాద్ తాళ్లూరు శ్రీకాంత్ వెంకట్రావు రాజకుమార్ భీముడు తేజావత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టరేట్లో ఎన్నికల సహాయ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి**

నూతన కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన లోకసభ ఎన్నికలు- 2024 సహాయక కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ బుధవారం ప్రారంభించారు. ఈ కేంద్రంలో ప్రజలకు ఓటరు సంబంధ సమస్యలు, సందేహాలకు, జాబితాలో పేరు ఉన్నది లేనిది, ఏ పోలింగ్ స్టేషన్ లో ఓటు ఉన్నది తెలుసుకోవడానికి సూచనలు, సహాయం చేస్తారని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. లోకసభ ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులకు బ్లాంక్ నామినేషన్ పత్రాలు ఇవ్వడం, నామినేషన్ పత్రాల పూరింపులో సలహాలు, సందేహాల నివృత్తి చేయడం, ఓటరు జాబితాలో అభ్యర్థి పేరు, అభ్యర్థుల ప్రపోజర్ల పేర్లు ఉన్నవి లేనివి చూడడం జరుగుతుందని అయన అన్నారు. ఎన్నికల సంఘం నుండి వచ్చిన నామినేషన్ పత్రాలు ఇవ్వడం జరుగుతుందని, ఆన్లైన్ లో డౌన్లోడ్ చేయడం లాంటివి చేయకూడదని, నామినేషన్ పత్రాల్లో తేడాలు ఉంటే సమస్యలు వస్తాయని, కావున ఇట్టి సహాయక కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ యూవరాజ్, జిల్లా రెవిన్యూ అధికారిణి రాజేశ్వరి, మాస్టర్ ట్రైనర్లు కె. శ్రీరామ్, మదన్ గోపాల్, కలెక్టరేట్ ఏఓ అరుణ, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్లు రాంబాబు, సత్యనారాయణ, వి. వెంకన్న కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయండి

**- కార్యకర్తలకు పిలుపునిచ్చిన డిసిసి అధ్యక్షుడు దుర్గాప్రసాద్**

**ఖమ్మం ఏప్రిల్ 10 ప్రజాజ్యోతి**



మండు వేసవిలో చల్లని తాగే నీరును ఉచితంగా అంద జేయడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన తారకరామ ఆటోనగర్ వారు అభినందనీయులని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పూవాళ్ళ దుర్గాప్రసాదరావు తెలిపారు. ఖమ్మం నగరం లోని తారకరామ ఆటోనగర్ లో చలివేంద్రాన్ని మహంకాళి మల్లికార్జున రావు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దుర్గ ప్రసాద్ ప్రారంభించారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఏ బ్లాక్ అద్యక్షుడు నగరపాలక సంస్థ మాజీ కార్పొరేటర్ యర్రం బాల గంగాధర్ తిలక్ తో పాటు పలువురు ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఖమ్మం జిల్లాలో ఈ వేసవి ఎండలు మండిపోతున్నాయని, బాటసారిల దాహం తీర్చేందుకు తారక రామ ఆటోనగర్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం హర్షనీయమని దుర్గ ప్రసాద్ తెలిపారు. ప్రజా సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ఎప్పుడు ముందుండే తారకరామ ఆటో నగర్ నిర్వాహకులు అభినందనీయులని కొనియాడారు. ఆయా సంస్థలు ముఖ్యంగా స్వచ్ఛంద సేవా సంస్థలు చలివేంద్రాలను ఏర్పాటు చేసి బాటసారిల దాహార్తిని తీర్చాలని దుర్గాప్రసాద్ ప్రజలను కోరారు కార్యక్రమంలో బాణాల లక్ష్మణ్ గారు బోజడ్ల సత్యనారాయణ రవి శ్రీశైలం దానాలు పేరయ్య అరవై పల్లి శివ ఎస్కే రజ్జి గంగవరపు శ్రీనివాసరావు భీముడు వినోదు రెడ్డి గారు తుపాకుల మధు రాకేష్ రెడ్డి శ్రీరాములు రామారావు రాకేష్ తారకరామ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు పట్టణంలో పలు కుటుంబాలను పరామర్శించిన : మాజీ ఎమ్మెల్యే సండ్ర



కల్లూరు ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి): మేజర్ గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు దార్ల నరసింహారావు మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, పుల్లయ్య బంజర్ రోడ్డు లోని వారి నివాస గృహంలో జరుగు దశదిన కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొని,మృతురాలి చిత్ర పటానికి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సానుభూతి తెలిపారు.శాంతి నగర్ కు చెందిన నల్లగట్ల రామలక్ష్మి (75), గత రాత్రి ఆకస్మికంగా మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వారి నివాస గృహానికి వెళ్లి భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించి తీవ్ర సంతాపం తెలిపారు.వారి కుమారులు న్యూ డెమోక్రసీ ఎమ్మెల్ పార్టీ నాయకులు నల్లగట్ల సీతారాములు, సంజీవరావు లను ఓదార్చి సానుభూతి తెలిపారు.కార్యక్రమంలో బి అర్ ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ,న్యూ డెమోక్రసీ ఎమ్మెల్ పార్టీ డివిజన్ నాయకులు అవుకు వెంకన్న (వెంకటరెడ్డి), బి అర్ ఎస్ నాయకులు మేకల కృష్ణ, కొరకొప్పు ప్రసాద్,రాచమళ్ళ నాగేశ్వరరావు,బొల్లం వెంకటేశ్వర్లు,మాజీ ఎంపిటిసి ఖమ్మంపాటి పుల్లారావు,మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు,ఖమ్మంపాటి రమేష్,కుంచాల దుర్గారావు, యంగల వెంకటేశ్వర్లు,గద్దల శ్రీరాములు,నల్లగట్ల ప్రకాశం, బోల్లం వెంకన్న ,పున్నయ్య, నల్లగట్ల మారయ్య,సంగేపు కృష్ణ,నల్లగట్ల రాంబాబు, కంచపోగు సత్యం,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నోటుకి ఓటు అమ్ముకుంటే ఐదేళ్ల భవిష్యత్తు అధోగతే!

**జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి లోక్ నాథ్**

**-డబ్బుకి ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా.. శవంతో సమానం పోస్టర్ల ఆవిష్కరణ**

**ఖమ్మం ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి**




ఎన్నికల్లో రాజకీయనాయకులు చూపే డబ్బు ఎరకు ఆశపడితే - మరో ఐదేళ్ల పాటు మోసపోవడం ఖాయమని జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి లోక్ నాథ్ అన్నారు. బుధవారం మధ్యాహ్నం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఓటు అమ్ముకోవద్దు... డబ్బుకి, మద్యానికి ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా.. శవంతో సమానం పోస్టర్లను జిల్లా నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలతో సంబంధం లేకుండా - పోటీచేసే అభ్యర్థుల నైతికవర్తన, అర్హత, నిబద్ధత, సమర్థత మొదలైన వాటిని వివేచించి మాత్రమే అభ్యర్థిని ఎన్నుకోవాలని సూచించారు.ఎన్నికల్లో రాజకీయ నాయకుల ధన ప్రలోభాన్ని, ఓట్ల కొనుగోలును ఎండగడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ పట్ల ఓటర్ల బాధ్యతను చాటి చెపుతూ జైభారత్ ఉద్యమం ఆధ్వర్యంలో జైభారత్ 'జస్ట్ ఓట్ క్యాంపెయిన్'ను తెలంగాణ వ్యాప్తంగా ఉధృతంగా చేపడుతున్నామని జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి సత్యనారాయణ గోల తెలిపారు. జైభారత్ బీసీ పోరాట వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి వీరన్న మాట్లాడుతూ ధన ప్రవాహం వెల్లువలా ప్రవహిస్తున్న ప్రస్తుత ఎన్నికల వ్యవస్థ ద్వారా నిరుపేద వర్గాలు చట్టసభల్లోకి అడుగుపెట్టగలమని కనీసం కలలోనైనా ఊహించే పరిస్థితి లేదని అన్నారు.నాయకుల డబ్బు ప్రలోభానికి లోనైతే ఓటర్లమైన మనం చిల్లరదొంగల కంటే హీనమైపోతామని, అప్పుడు మన ఓట్లతో గెలిచే నాయకులు గజదొంగలై దేశాన్ని కళ్లముందే దోచుకుపోతారని అన్నారు. నాయకులు విసిరే డబ్బుకి మనం ఆశపడుతున్నామంటే- భవిష్యత్తులో ఆ నాయకులు పాల్పడబోయే అవినీతికి మనమే లైసెన్స్ ఇచ్చినట్టవుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జైభారత్ జస్ట్ ఓటు రాష్ట్ర కార్యదర్శి కోటయ్య, జైభారత్ బీసీ పోరాట వేదిక రాష్ట్ర కార్యదర్శి అశోక్ గౌడ్ జైభారత్ ఎస్సి పోరాట వేదిక జిల్లా నాయకులు రాజారత్నం, సంజీవరావు, కోటయ్య పాల్గొన్నారు.

# సినీ రంగంలో పట్టు సాధిస్తున్న సతీష్ పేటేటి

**- చిన్నతనం నుండి సినీరంగంపై మక్కువ - కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ముందడుగు**

**- 24 శాఖల్లో పట్టు సాధించిన వైనం - మంచి దర్శకుడుగా గుర్తింపు లక్ష్యం**



**మధిర ఏప్రిల్ 10 ప్రజాజ్యోతి**

సినీ వినీలాకాశంలో మంచి దర్శకుడుగా గుర్తింపు సాధించడమే తన లక్ష్యమని వర్ధమాన దర్శకుడు సతీష్ పేటెటి పేర్కొన్నారు మధిర నియోజకవర్గ పరిధిలోని ఎర్రుపాలెం మండలం రామన్నపాలెం గ్రామానికి చెందిన నవ యువ దర్శకుడు సతీష్ చిన్నతనం నుండి సినీ రంగంపై మక్కువతో సినిమా మీద ప్రేమతో చదువుకుంటూ మధ్య మధ్యలో సినిమా ప్రయత్నాలు చేస్తూ సినిమా రంగం లోకి ప్రవేశించాలని తల్లి ఇచ్చిన పదివేల రూపాయలతో హైదరాబాద్ వెళ్లిఅనేక ఇబ్బందులు పడుతూ ఎవ్వరి సహకారం లేకుండా చిన్న చిన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఎన్నో ఒడిదుడుకులను అధిగమిస్తూ తనకు వచ్చిన అవకాశాలతో సెట్/ప్రొడక్షన్ వర్క్ చేస్తూ దర్శకుడు అవ్వాలని దృఢ సంకల్పంతో జీ తెలుగు , ఈటీవీ సీరియల్ లో అసిస్టెంట్, అసోసియేట్ డైరెక్టర్ గా చేసి కొన్ని సినిమాలకు అసోసియేట్, అసోసియేట్ డైరెక్టర్ గా చేసి ఇప్పుడు దర్శకునిగా అడుగు పెట్టాడు ప్రస్తుతానికి ఒక నూతన చిత్రానికి దర్శకత్వం వహించగా అది ఇటీవల ఖమ్మం పట్టణంలో మూడవ షెడ్యూల్ తో సినిమా పూర్తి చేసారు.ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుంది. అన్ని కార్యక్రమాలను త్వరితగతన పూర్తి చేసి త్వరలోనే టైటిల్ టీజర్ చిత్ర విశేషాలను ప్రకటించబోతున్నానని ఆ సినిమా విడుదల తర్వాత మరో కొన్ని సినిమా ప్రాజెక్టు పనులు కూడా ఉన్నాయని సతీష్ తెలిపారు కుటుంబ సభ్యుల మరియు ప్రేక్షక అభిమానుల ఆదరాభిమానాలతో మంచి దర్శకుడిగా గుర్తింపు సాధించడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా సతీష్ తెలిపారు

# ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలి




**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 10 ప్రజాజ్యోతి**

ఎన్నికల నోడల్ అధికారులు, తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా చేపట్టాలని, రాబోయే ఎన్నికలు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎన్నికల నోడల్ అధికారులతో, ఎన్నికల సన్నద్ధతపై జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నామినేషన్ సహాయక కేంద్రాల ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్, ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన పై సమీక్ష నిర్వహించారు. ఎన్నికలకు సబంధించి ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల మేరకు అన్ని ముందస్తు చర్యల్లో వేగం పెంచాలని అన్నారు. ఈ నెల 18 నుండి నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, నామినేషన్ లకు సంబంధించి సామాగ్రి, ఎలక్షన్ కమిషన్ నుండి నామినేషన్ ప్రింటెడ్ పత్రాలు, ఇట్టి బ్లాంక్ నామినేషన్ పత్రాలు అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసి, పోటీచేసే అభ్యర్థి, ప్రపోజర్ల ఓటుహక్కు ఉన్నది లేనిది చూడడం, పోస్టల్ బ్యాలెట్లు, ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, ఆబ్సెంటీ ఓటర్లు, 85 సంవత్సరాల వయస్సు దాటిన సీనియర్ సిటీజేన్లు, దివ్యా%శీ%గులు, ఎస్సెన్షియల్ సర్వీసెస్ లో పనిచేసే వారికి ఫారం 12, 12ఏ లు తీసుకోవాలన్నారు. ఎన్ఐసి పోర్టల్ నుండి ఎవరు, ఎక్కడ పనచేయుచున్నది నివేదిక తీసుకొని, దాని ప్రకారం చర్యలు చేపట్టారు. గత ఎన్నికల్లో హోమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించిన వారికి తిరిగి కల్పించాలన్నారు. మే 3 నుండి హోం ఓటింగ్ చేపట్టనున్నట్లు, దీనికి అన్ని చర్యలు చేపట్టాలన్నారు. సెగ్మెంట్లలో ఇవిఎంల భద్రపర్చుటకు స్ట్రాంగ్ రూంలు ఏర్పాటు చేయాలని, పోస్టల్ బ్యాలెట్లు భద్రపర్చడానికి మండల స్థాయిలో భద్రతతో కూడిన స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుచేయాలన్నారు. సువిధ అనుమతులు నిర్ణీత కాలవ్యవధిలోగా జారీచేయాలన్నారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్లు సత్యప్రసాద్, మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ యువరాజ్, డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్, అదనపు డిసిపి ప్రసాదరావు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు : వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**కారేపల్లి, ఏప్రిల్ 10, ప్రజాజ్యోతి:**

నేడు గురువారం రంజాన్ పర్వదినం (రమదాన్,ఈద్ ఉల్ ఫితర్) సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సింగరేణి మండల పరిధిలోని ముస్లిం సోదర, సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షల మాసం క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం,ప్రేమ,క్షమ,దయ,ఉపకారం, సోదరభావం,ఐక్యతను పెంపొందిస్తుందని ఆయన పేర్కొన్నారు.పవిత్ర ఖురాన్ అవతరించిన మాసంలో ముస్లింలు ఉపవాసాలు ఉంటూ ఆధ్యాత్మిక చింతనతో ప్రత్యేక ప్రార్థనలు, దానధర్మాలు చేస్తుంటారన్నారు. తెలంగాణ సమాజం మత సామరస్యానికి పెట్టినది పేరని ఆయన వివరించారు.ముస్లింలు తమ ఉపవాస దీక్షలు విరమించి భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రీవారి బ్రహ్మోత్సవాలు



**ఎర్రుపాలెం, ఏప్రిల్ 10, ప్రజాజ్యోతి:**

తెలంగాణ తిరుపతిగా విలసిల్లుతున్న మండలంలోని జమలాపురం స్వయంభు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో వసంత నవరాత్రి బ్రహ్మోత్సవములు అంగరంగ వైభవంగా మంగళవారం ప్రారంభమయ్యాయి. వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యములు నడుమ ఐదు గంటలకు తీర్థం బిందెను సాంప్రదాయ బద్ధంగా తెచ్చుటతో ఉత్సవములకు అంకురార్పణ జరిగినది. తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తము నందు స్వామివారికి సుప్రభాత సేవ, సర్వాంగ అభిషేకము, నూతన వస్త్ర అలంకరణ, ఉగాది వేప పువ్వు ప్రసాదం నివేదన, నీరాజనం మంత్రపుష్పములు జరిపి భక్తులకు చందనలంకరణము లో స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం 9 గంటల నుండి శ్రీ క్రోధినామ సంవత్సర ఫలితములు తెలుపుతూ పంచాంగ శ్రవణము కార్యక్రమమును ఆలయ వేద పండితులు శ్రీ గనదళం అనంత శయనాచార్యులు, భక్తులకు వివరించినారు. శ్రీ క్రోధి సంవత్సరమునకు రాజు కుజుడు, అని మంత్రి శని అని తెలుపుతూ నవ నాయకులలో కేవలం ఇరువురు మాత్రమే శుభులు అని పేర్కొన్నారు. ప్రజలందరూ భక్తి భావన కలిగి యుందురు. పశుపాలకుడు యముడు అగుటచే సామాన్య వర్షపాతం నమోదు అవునని, ఎర్రని ధాన్యములు ఎక్కువగా పండుట జరుగును అని తెలిపినారు. ఉత్సవములు ప్రారంభం అనంతరం యాగశాల యందు కార్యనిర్వాహణాధికారి చేతుల మీదగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమము నిర్వహించడం జరిగినది. అనంతరం ఉదయం 10 గంటల 30 నిమిషాల నుండి భక్త కళ్యాణం నిర్వహించడం జరిగినది. దేవాలయమునకు విచ్చేసిన భక్తులందరికీ విశేషముగా అన్న ప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు, ఆలయ ఫౌండర్ ట్రస్ట్ ఈ ఉప్పల శ్రీ రామ చంద్ర మూర్తి , వకులా మాత స్టేడియం దాత తుళ్లూరు కోటేశ్వరరావు దంపతులు స్వామివారి కరపత్రం డోనర్ శ్రీ వెంకటేశ్వర కోల్డ్ స్టోరేజ్ ఎల్ మోహన్ రెడ్డి దంపతులు, భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికల సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన ఎం రాజేశ్వరి

**ఖమ్మం రూరల్ ఏప్రిల్ 10 ప్రజాజ్యోతి**

ఖమ్మం రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో లోకసభ ఎన్నికలు-2024 సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సహాయ రిటర్నింగ్ అధికారిణి ఎం. రాజేశ్వరి తెలిపారు. ప్రజలకు ఓటరు జాబితాలో పేరు ఉన్నది లేనిది, ఏ పోలింగ్ స్టేషన్ లో ఓటు ఉన్నది తెలుసుకోవడానికి, ఓటరు సంబంధ సలహాలు, సూచనకు సహాయం చేస్తారని ఆమె తెలిపారు. ఇట్టి సహాయక కేంద్రంలో లోకసభ ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులకు బ్లాంక్ నామినేషన్ పత్రాలు ఇవ్వడం, నామినేషన్ పత్రాల పూరింపులో సలహాలు, సందేహాల నివృత్తి చేయడం, ఓటరు జాబితాలో అభ్యర్థి పేరు, అభ్యర్థుల ప్రపోజర్ల పేర్లు ఓటర్ జాబితా లో ఉన్నవి లేనివి చూడడం జరుగుతుందని ఆమె అన్నారు. ఎన్నికల సంఘం నుండి వచ్చిన నామినేషన్ పత్రాలు ఇవ్వడం జరుగుతుందని, ఆన్లైన్ లో డౌన్లోడ్ చేయడం లాంటివి చేయకూడదని, నామినేషన్ పత్రాల్లో తేడాలు ఉంటే సమస్యలు వస్తాయని, కావున ఇట్టి సహాయక కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సహాయ రిటర్నింగ్ అధికారిణి అన్నారు.

# కోట మైసమ్మ తల్లి ఆలయంలో ఘనంగా అన్నదానం



**కారేపల్లి,ఏప్రిల్ 10, ప్రజాజ్యోతి:**

సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో వేంచేసియున్న కోట మైసమ్మ తల్లి ఆలయంలో నిర్వహిస్తున్న పవిత్ర బ్రహ్మోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా బుధవారం ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఇల్లందు పట్టణానికి చెందిన ఏపీఎల్ వెజిటబుల్స్ హోల్సేల్ అండ్ రిటైల్ మార్కెట్ కు చెందిన శ్రీ నారాయణ లోత్, నరేష్ లోత్,జక్కుల రామకోటేశ్వరరావు లఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తాటిపల్లి సుబ్బారావు,మని చందు, ఏలూరి మధుబాబు,గండే నరేష్,అరవపల్లి రాధాకృష్ణ,రామిడి శంకర్,చందా చక్రధర్,సైఫా రాజశేఖర్,ఆలయ పూజారి కైలాశర్మ,మాజీ ఎంపీటీసీ సభ్యురాలు మూడ్ జ్యోతి,మాజీ సర్పంచ్ బాణోత్ బన్సీలాల్,ఆలయ సిబ్బంది సాయి,మూడు మోహన్ చౌహన్,గణితి నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ నుండి రక్షించుకుందాం

## పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 10 ప్రజాజ్యోతి**



వడ దెబ్బ ప్రమాదకరమని జాగ్రత్తలతోనే నివారణ సాధ్యమని జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో "వడదెబ్బ నుంచి రక్షించుకుందాం" అనే ప్రచార పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి జాగ్రత్తలు తప్పనిసరని పేర్కొన్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఎండ వేడి నుంచి రక్షణ పొందాలన్నారు. కనీస జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పట్టణాలు, గ్రామాల్లో జరిగే ప్రభుత్వ కార్యక్రమాల్లో స్థానిక ప్రజలను వేసవి జాగ్రత్తలపై అవగాహన పరచాలని అధికారులను సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.ఈ ఆవిష్కరణ లో అదనపు కలెక్టర్లు సత్యప్రసాద్, మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ యువరాజ్, డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్, అదనపు డిసిపి ప్రసాదరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మాలతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

## ఎంపిపి మలోత్ శకుంతల

**కారేపల్లి,ఏప్రిల్ 10,ప్రజాజ్యోతి:**



మండలంలోని ప్రజలకు తాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలని సింగరేణి మండల ఎంపీపీ మాలోత్ శకుంతల సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో తన చాంబర్లో మాట్లాడుతూ మండల పరిధిలోని 41 గ్రామపంచాయతీలలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఎక్కడ కూడా మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలని అందుకు ప్రత్యేక అధికారులు,ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు బాధ్యత వహించాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సిబ్బందితో గ్రామాలలో పర్యటించి చేతి పంపులకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆమె సూచించారు. గ్రామాలలోని మంచినీటి ట్యాంకర్లను కూడా వాడి నీటి ఎద్దడి లేకుండా నివారించాలని ఆమె పేర్కొన్నారు.

# కారేపల్లిలో ఏటీఎం ప్రారంభం

**కారేపల్లి, ఏప్రిల్ 10, ప్రజాజ్యోతి**
సింగరేణి మండల కేంద్రంలో నూతనంగా ఏటీఎంను బుధవారం స్థానిక వైద్యులు సామినేని రాఘవులు ప్రారంభించారు. స్థానిక బస్టాండ్ సెంటర్లోని కృష్ణ కిరాణం ఆధ్వర్యంలో హిటాచి ఏటీఎం ను ఏర్పాటు చేశారు. ఏటీఎం ప్రారంభించిన అనంతరం వైద్యులు రాఘవులు మాట్లాడుతూ సింగరేణి మండల కేంద్రంలో ఆర్థిక అవసరాల కోసం నగదు విత్ డ్రా చేసుకునేందుకు బ్యాంకు సమయం తర్వాత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి తలెత్తిందన్నారు. నూతన ఏటీఎం ఏర్పాటుతో బ్యాంకు వేళలతో సంబంధం లేకుండా సెలవు దినాల్లో సైతం ఏటీఎం నుంచి నగదును విత్ డ్రా చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కేస రవికుమార్ మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉండేందుకు ఏటీఎం ను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. అన్ని రకాల కార్డులను ఏటీఎం ఆమోదిస్తుందని వినియోగదారులు ఈ అవకాశాన్ని



వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు గౌరవ్ శుక్ల, దీనారావు, ప్రభాకర్, గ్రామస్తులు సూర్యదేవర వెంకటేశ్వరరావు, ఎర్ర చక్రపాణి, శివాజీ, ఓరుగంటి రాజు, చిరునోముల మాధవ్, మైలవరపు సాయి భరత్, చంద్రగిరి ప్రశాంత్, వినీల్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన
# పవిత్ర బ్రహ్మోత్సవాలు



**కారేపల్లి,ఏప్రిల్ 10, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న కోటమైసమ్మ తల్లి పవిత్ర బ్రహ్మోత్సవ కార్యక్రమాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులు పాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజు ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పర్సాపట్టాభి రామారావు విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలతో ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. వేద పండితుల ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. మూడు రోజులు పాటు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా రెండో రోజు గురువారం అమ్మవారికి జలబిందెల సమర్పణ, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ పూజారి కైలాష్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పర్సా సాయి, మూడు మోహన్ చౌహాన్, గణిత నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల్లో నీటి నిల్వ సామర్థ్యం పెరిగేలా
# చర్యలు చేపట్టాలి :జిల్లా కలెక్టర్ వి పి గౌతం

**- చెరువులలో చెత్తను పూటికను తొలగించాలి - చెరువులో తీసిన పూటికను రైతులు పొలాల్లో ఉపయోగించుకునేలా చూడాలి**
**-వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్,10 ప్రజాజ్యోతి :** చెరువుల్లో పేరుకుపోయిన చెత్తను పూడిక తీయడం ద్వారా చెరువులో నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు రైతు పొలల్లో సారవంతమైన ఎరువుకు ఉపయోగపడు తుందని ఇట్టి ప్రక్రియను పారదృకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి వ్యవసాయ, ఇర్రిగేషన్ శాఖల అధికారులతో చెరువుల పూడికతీత, రైతుల అవసరాలకు చెరువుమట్టి సరఫరాపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెరువులలో పేరుకుపోయిన పూడికను తొలగించడం ద్వారా చెరువు నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు పూడిక ద్వారా తీసిన మట్టిలో పంటలకు కావలసిన పౌష్టికమైన ధాతువులు పంట దిగుబడికి దోహదపడతుందన్నారు. ఇట్టి సమాచారం రైతులకు తెలియజేయాల్సిన అవసరం ఇర్రిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులపై ఉందన్నారు. అవసరమైన రైతులు తమ పరిధిలోని రైతువేదికలలో ఉండే వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి తమ అవసరాలకనుగుణంగా వివరాలను దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతులు ఇర్రిగేషన్ శాఖ అధికారుల వద్దకు వెళ్లాల్సిలన అవసరం ఉండదని వ్యవసాయ శాఖ అధికారులు వివరాలను ఇర్రిగేషన్ శాఖ అధికారులకు వివరాలను తెలియజేసి సారవంతమైన, పూడిక తీసిన మట్టిని సమకూర్చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఇరిగేషన్ ఎస్.ఇ. నరసింగరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, ఇరిగేషన్ ఇ.ఇ. మంగళంపూడి వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఇంజనీర్లు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖానాను సందర్శించిన కలెక్టర్

**-వేసవిలో ఎండలపై ప్రజలకు అవగాహన కల్పించాలి**
**-రోగులకు గర్భిణీలకు అవసరమైన ఔషధాలు అందుబాటులో ఉంచాలి**
**-సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యమే లక్ష్యం**



**ఖమ్మం ఏప్రిల్ 10 ప్రజాజ్యోతి**
పల్లె దవాఖానలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్, రఘునాథపాలెం మండలం వి. వెంకటయపాలెం గ్రామంలోని పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. షుగర్, బి పి. వ్యాధిగ్రస్థులకు ప్రతి నెలా మందులు ఇవ్వాలన్నారు. వ్యాధినిరోధక టీకాలు ఎంతమంది పిల్లలకు ఇచ్చినది, ఇంకా ఎంత మందికి ఇవ్వాల్సింది అడిగి తెలుసుకున్నారు. వ్యాధినిరోధక టీకాలు ఇవ్వాల్సిన ప్రతి ఒక్క పిల్లవాడికి అందించాలన్నారు. పాము, కుక్క కాట్లకు మందులు అందుబాటులోఉంచాలన్నారు. ఇడిడి చార్ట్ ప్రదర్శించాల న్నారు. గర్భిణులకు అవసరమైన పరీక్షలు సమయానుసారం చేయించాలని ఆయన తెలిపారు. పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఎండ వేడి నుంచి కనీస జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పట్టణాలు, గ్రామాల్లో జరిగే ప్రభుత్వ కార్యక్రమాల్లో స్థానిక ప్రజలను వేసవి జాగ్రత్తలపై అవగాహన పరచాలని అధికారులను సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మాలతీ, డాక్టర్ బాలకృష్ణ మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో
# వి.యం బంజర బస్టాండ్ లో చలివేంద్రం ప్రారంభం




పెనుబల్లి, ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి): పెనుబల్లి మండలం వి.య్యం బంజర పట్టణ ఆర్యవైశ్య సంఘం వారి సహకారంతో బంజర బస్టాండ్ లో ప్రయాణికులకు మినరల్ వాటర్, చలివేంద్రం ను సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి బుధవారం ప్రారంభించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు వేసవిలో ప్రయాణికుల ఇబ్బందులు గమనించి వారి దాహాన్ని తీర్చేందుకు కూలింగ్ మినరల్ వాటర్ ఏర్పాటు చేయడం హర్షణీయమని, ఈ సందర్భంగా డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం నిస్వార్థంగా వారికి తాగునీరు అందించాలని సంకల్పంతో వేసవి మొత్తం మూడు నెలలపాటు సొంత ఖర్చులతో ఆర్యవైశ్య పట్టణ కమిటీ మినరల్ వాటర్ పంపిణీ చేస్తుందని వారిని ఈ సందర్భంగా అభినందించారు. ఎలాంటి స్వార్థం లేకుండా సేవే లక్ష్యంగా ఆర్యవైశ్య బంజర పట్టణ కమిటీ ఏర్పడిందని ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు కొదుమూరి శ్రీనివాసరావు అన్నారు. ప్రయాణికులు నీటిని వృధా చేయకుండా మినరల్ వాటర్ ను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొదుమూరి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు మిట్టపల్లి నరేంద్ర కుమార్, ఆచంటి వినయ్ కుమార్, కోదుమూరి వీరభద్రం, దారా సుధాకర్, సూరే దుర్గాప్రసాద్, ఆదిత్య, ఎస్.ఎం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్స్ కు పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలి

**ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ మండల నాయకులు గోగినపల్లి నాగేశ్వరరావు**

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 10, ప్రజాజ్యోతి :** ప్రైవేట్ టీచర్స్ కు పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ మండల నాయకులు గోకినపల్లి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం మండల పరిధిలోని దమ్మాయిగూడెం సరస్వతి విద్యాలయం, ఎవర్ గ్రీన్ పాఠశాలల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఎవర్ గ్రీన్ పాఠశాల యందు జరిగిన ప్రైవేట్ టీచర్స్ ముఖ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ టీచర్స్ కు పిఎఫ్ ఈఎస్ఐ కచ్చితంగా అమలు చేసి ప్రైవేట్ టీచర్స్ కు 5 లక్షల ఉచిత భీమా హెల్త్ కార్డులు ఇవ్వాలని




కోరినారు ఈ సందర్భంగా క్రోదినామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని దమ్మాయిగూడెం ఎవర్ గ్రీన్ పాఠశాల యందు ప్రైవేట్ ఉపాధ్యాయులు టి పి టి ఎఫ్ తిరుమలయా పాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో టిపిటిఎఫ్ 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమలాయ పాలెం మండల కమిటీ నాయకులు గోకినేనిపల్లి నాగేశ్వరరావు, పి. సత్యనారాయణ, గుగులోత్ హరి, సుజాత, సునీత, లలిత, బి అరుణ, తదితర ప్రైవేట్ టీచర్స్ పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ వద్దిరాజు

**-రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు ఎంపీ రవిచంద్ర**

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి** రంజాన్ పర్వదినం (రమదాన్,ఈద్ ఉల్ ఫితర్) సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణలోని ముస్లిం సమాజానికి, తెలంగాణకు చెందిన దేశవిదేశాలలో నివసిస్తున్న,స్థిరపడిన ముస్లిం సోదరసోదరీ మణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షల మాసం క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం,ప్రేమ, క్షమ,దయ,ఉపకారం, సోదరభావం,ఐక్యతను



పెంపొందిస్తుందని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.పవిత్ర ఖురాన్ అవతరించిన మాసంలో ముస్లింలు ఉపవాసాలు ఉంటూ ఆధ్యాత్మిక చింతనతో ప్రత్యేక ప్రార్థనలు, దానధర్మాలు చేస్తుంటారన్నారు.తెలంగాణ సమాజం మత సామరస్యానికి పెట్టినది పేరని ఆయన వివరించారు.ముస్లింలు తమ ఉపవాస దీక్షలు విరమించి భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 10 ప్రజాజ్యోతి** రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) పండుగను గురువారం జరుపుకోనున్న సందర్భంగా ఉభయ జిల్లాలతో పాటు రాష్ట్రంలోని ముస్లింలందరికీ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజులు ఎంతో నిష్ఠతో ఉపవాసాలు(రోజా) ఉండి.. ఆకలిదప్పుల విలువ తెలుసుకొని.. పవిత్రంగా జరుపుకునే ఈద్ ఇదని పేర్కొన్నారు. సహనం, త్యాగం, జాలి, దయ, సేవాగుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలనే దృఢ సంకల్పంతో...పిల్లలు, యువతకు దిశా నిర్దేశం చేసిన మాసం ఇదని తెలిపారు. మహమ్మద్ ప్రవక్త (స) ఆదేశానుసారం.. అనాది నుంచి నేటి వరకు ఫిత్రా పేరిట ఆహారం, వస్త్రాలు, నగదు రూపంలో పేదలకు సాయం చేస్తూ వస్తోన్న సంప్రదాయం ఎంతో గొప్పదని మంత్రి పొంగులేటి



అభివర్ణించారు. అంతటా ఈద్గాలు, మసీదులలో ప్రత్యేక ప్రార్థనల నడుమ రంజాన్ పండుగను సంబరంగా జరుపుకోవాలని, ఈద్ ముబారక్ ఆత్మీయ శుభాకాంక్షలతో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## ఈద్గా ప్రార్థనా స్థలాల్లో బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని ఈద్గా ప్రార్థన ప్రాంతాలలో పటిష్టమైన పోలీస్ భద్రత ఏర్పాట్లను చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఈద్గా ప్రాంతాల్లో ముస్లిం సోదరుల సామూహికంగా ప్రార్థనలు దృష్టిలో ఉంచుకొని బుధవారం నగరంలోని గోళ్లగూడెం ఈద్గా ప్రాంతాన్ని పోలీస్ కమిషనర్ సందర్శించారు. ట్రాఫిక్, పార్కింగ్, భద్రతపై నిర్వహకులతో పాటు అధికారులతో చర్చించారు. ప్రత్యేక ప్రార్థన కోసం వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగ కుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పండుగ సందర్భంగా పార్కింగ్ ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు, టౌన్ ఏసీపీ రమణమూర్తి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకై పోలీస్ కవాతు

**పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా శాంతియుత వాతావరణానికి ప్రజలందరూ సహకరించాలి ఎస్సై గిరిధర్ రెడ్డి**



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 10, ప్రజాజ్యోతి :** శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు ఉన్నారని ప్రజలకు నమ్మకం కలిగించడమే ఫ్లాగ్ మార్చ్ ప్రధాన లక్ష్యమని తిరుమలాయపాలెం స్టేషన్ హౌస్ ఆఫీసర్ బైరెడ్డి గిరిధర్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా ఎస్పీ సునీల్ దత్ ఆదేశాల మేరకు బుధవారం కాకరవాయి, జూపెడ, బచ్చోడు తండ, బచ్చోడు, బీరోలు పిండిప్రోలు, తిరుమలాయపాలెం ఆయా గ్రామలలో ప్రధాన వీధులలో ఐ టి బి పి సెక్యూరిటీ ఫోర్స్ సిఆర్పిఎఫ్ కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు ప్రజలందరికీ పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ధైర్యాన్ని కల్పించడానికే ఈ ఫ్లాగ్ మార్చ్ అని తెలిపారు. ఇందుకు ప్రజలందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# చిరస్మరణీయుడు మహ్మద్ రజబ్ అలీ వర్ధంతిసభలో భాగం

### రజబ్ అలీకి ఘననివాళి

**ఖమ్మం 10 ఏప్రిల్ ప్రజాజ్యోతి**



సుదీర్ఘకాలం శాసనసభ్యునిగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషిచేసిన మహ్మద్ రజబ్లీ చిరస్మరణీయుడని సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. తెలంగాణ సాయుధపోరాటయోధునిగా, కమ్యూనిస్టుపార్టీ నాయకునిగా రజబ్ అలీ ప్రజల హృదిలో నిలిచిపోయారని ఆయన తెలిపారు. మహ్మద్ రజబ్ అలీ 28వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం గిరిప్రసాద్భవన్లో బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన రజబ్ అలీ తొలినాళ్ళల్లో ఉర్దు తెలుగు అనువాదకునిగా పనిచేశారని, తెలంగాణలో నాటి ప్రత్యేక పరిస్థితులను చూసి కమ్యూనిస్టుపార్టీలో చేరారన్నారు. ఖమ్మం జిల్లాలో జరిగిన ఆంధ్రమహాసభ రైతాంగ ఉద్యమంలో, బండిపట్టాల ఉద్యమంలోను చురుకుగా పాల్గొన్నారని హేమంతరావు తెలిపారు. సాయుధ తెలంగాణ పోరాట కాలంలో మూడున్నర సంవత్సరాల పాటు రజబ్అలీ జైల్ జీవితం గడిపారని, ఖమ్మం నియోజకవర్గం నుండి రెండు సార్లు సుజాతనగర్ నియోజకవర్గం నుంచి 4 సార్లు శాసనసభకు ఎన్నికయ్యారన్నారు. చట్టసభలలో పేదల వాణి వినిపించి ప్రజల మనిషిగా పేరొందన్నారు. భారత కమ్యూనిస్టుపార్టీ నిర్వహించిన పలు ప్రజా ఉద్యమాలకు రజబ్ అలీ నాయకత్వం వహించారని గణేశ్వరం, వినోభానగర్ తదితర చోట్ల చారిత్రిక భూ పోరాటాలకు నాయకత్వం వహించి వందలాది ఎకరాలను పేదలకు పంపిణీ చేశారన్నారు. ముఖ్యంగా గిరిజన సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదని గిరిజనులు ఆయనను ముద్దుగా లంబాడోళ్ళ రాందాసుగా పిలుచుకునేవారని హేమంతరావు గుర్తుచేశారు. పాలకుల, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడమే రజబ్ అలీకి మనమిచ్చే నివాళి అన్నారు. ఈ సభలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గసభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, సి. హెచ్. సీతామహాలక్ష్మి, మేకలశ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు గాదె లక్ష్మినారాయణ, ఇటికాల రామకృష్ణ, యనాలి సాంబశివారెడ్డి, ఏనుగాంధీ, బోడా వీరన్న, ఎస్.కె. సైదా నాయకులు మేకల రవి, జ్వాల నర్సింహారావు, ఎస్.కె.చానా తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల

**ఖమ్మం ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి**



ఖమ్మం నియోజకవర్గం మరియు ఖమ్మం జిల్లా ముస్లిం సోదరులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు,నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులు అల్లా దీవెనలు నిండుగా అందుకోవాలని అభిలషించారు, మతసామరస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు నిదర్శనమని,రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, దయ, సోదర భావం ఐక్యతను పెంపొందించాలని ఆకాంక్షించారు.

## గొర్రెల కాపరి కొమ్ము వెంకన్న కు ఆర్థిక సహాయం అందించిన కాకరవాయి యువకులు

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 10, ప్రజాజ్యోతి :**



మండల పరిధిలోని కాకరవాయి గ్రామంలో ఇటీవల ఎస్సీ కాలనీలో కొమ్ము వెంకన్న కు చెందిన 40 మేకలు కుక్కల దాడి వలన చనిపోయిన కారణంగా వారి కుటుంబాన్ని పరామర్శించి 15 వేల రూపాయల ఆర్థిక సాయం అందించిన నల్లగట్టు ఉపేందర్, నల్లగట్టు నాగరాజు, జిల్లా కృష్ణ, నల్లగట్టు మహేష్ బాబు

## ఘనంగా టెంజూ నగర అధ్యక్షులు జగదీష్ పుట్టినరోజు వేడుక





**ఖమ్మం ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి :** టీయూ డబ్ల్యూయుజె (టీజేఎఫ్) యూనియన్ టెంజూ నగర అధ్యక్షులు యలమందుల జగదీష్ పుట్టిన రోజు వేడుకను బుధవారం ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు.యూనియన్ లీడర్లు జగదీష్ చే కేక్ కట్ చేయించి సంబరాలు జరిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులతో పాటుగా అన్ని కార్యవర్గ సభ్యులు,జిల్లా భాద్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అంతే కాకుండా యూనియన్ లకు అతీతంగా జగదీష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.పుట్టినరోజు వేడుక కార్యక్రమంలో టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు,కెరటం నాగయ్య,ఉపేందర్,వీడియో గ్రాఫర్లు నాగరాజు,ఫయాజ్, శరత్,పృధ్వి,హర్షద్, సంపత్,వినయ్, సునీల్,సుధాకర్,రవి, టెంజూ నగర కార్యదర్శి అశోక్, సాయి,సాయి కార్తీక్,సైదులు,ఉమేష్,శ్రీధర్ శర్మ,బిక్కి గోపి,జీవన్, ముత్యాల కోటేశ్వరరావు,ఫోటో గ్రాఫర్లు స్టార్ శ్రీను,వి.రవి, మహేష్,పేంటీ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ప్రధాని మోడీ మూడోసారి అధికారం చేపట్టటం ఖాయం : తాండ్ర వినోద్ రావు





**వైరా, ఏప్రిల్ 10 ( ప్రజా జ్యోతి ):** ఎన్నికల ప్రచార పర్వంలో దూసుకుపోతున్న బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు బుధవారం వైరా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి ప్రజలను కలుసుకున్నారు. వారి విజయాన్ని ఆకాంక్షిస్తూ ప్రముఖ వైద్యులు, శ్రీ రక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (జీవీ) ప్రచారంలో పాల్గొన్నారు. పలువురు భారతీయ రాష్ట్ర సమితి నాయకులు బీజేపీలో చేరడం, రైతు కూలీలు, చిరు వ్యాపారులు వినోద్ రావు కి ఆప్యాయపూర్వకంగా ఆహ్వానం పలకడం ఈ రోజు విశేషాలు. వారితో పాటు బీజేపీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, అసెంబ్లీ ఇంచార్జ్ రుక్మరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, జిల్లా ఉపాధ్యక్షులు బండారు నరేష్ , అసెంబ్లీ కన్వీనర్ ల్లూరి కోటేశ్వరరావు ఉన్నారు. కొణిజర్ల గ్రామములోని శివాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు తిప్పతి మల్లికార్జున్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి ఈ రోజు ప్రచారాన్ని ప్రారంభించారు. స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఖమ్మం ప్రజలకు ఉండాలని కోరుకున్నారు. బీ ఆర్ ఎస్ కు చెందిన పలువురు ముఖ్య నేతలు ఈ రోజు బీజేపీ లో చేరారు. చల్లా శ్రీకాంత్, చల్లా నాగరాజు, పెనుగొండ నాగార్జున, సముద్రాల నర్సింహారావు, చల్లా కనకరావు, ఉమేష్ యాదవ్, తదితర నాయకులకు వినోద్ రావు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనకు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలోకి వారు చేరామని ఈ సందర్భంగా చెప్పారు. కొణిజర్ల మండల కేంద్రంలోని 100 రోజుల ఉపాధి హామీ కూలీలను కలుసుకున్నారు. కేంద్రంలో నరేంద్రమోదీ ఉపాధి హామీ కూలీలకు 200 రూపాయల నుండి 300 పెంచిన విషయాన్ని వారికి తెలియజేసారు. మండుటెండలో వారందరు పనులు చేయడం చూసి ఆయన వారందరికీ మజ్జిగ అందజేశారు.తనికెళ్ళ గ్రామంలో తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ మన దేశం రామ రాజ్యాంగా ఉండాలంటే కేంద్రంలో మళ్ళీ నరేంద్ర మోడీ ఉంటేనే అది సాధ్యమైతుంది అని అన్నారు. చిన్న గోపతి గ్రామములోని మిర్చి పండించే వ్యవసాయ కూలీలను కలిశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ మహిళలకు ఇస్తున్న వివిధ పథకాల గురించి వారికి ఆయన తెలియజేసారు. అనంతరం, ఆనంతారం గ్రామంలో పర్యటన సాగింది. మహిళలు పెద్దఎత్తున మంగళహారతులతో జై శ్రీరామ్ జై శ్రీరామ్ నినాదాల నడుమ ఘన స్వాగతం పలికారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలు ధర్మానికి అధర్మానికి మధ్య జరిగే యుద్ధమని, 500 సంవత్సరాల స్వప్నాన్ని నెరవేరుస్తూ అయోధ్యలో బాల రాముడి మందిరం మన నరేంద్రమోదీ నిర్మించారని ఆయన అన్నారు. తనకి ఓటు వేస్తే నరేంద్ర మోడీ కి ఓటు వేసినట్టే అని ఆయన తెలియజేసారు. గ్రామస్థులతో కలిసి అక్కడి శ్రీ రాముడి గుడికి వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు. మే 13 వ తేదీన జరిగే ఎన్నికల్లో అందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన గ్రామస్థులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గల్ల సత్యనారాయణ, నెల్లూరు కోటేశ్వరరావు , శ్యామ్ రాథోడ్, బండారు నరేష్ ,ఏలే భద్రయ్య, మనుబోలు వెంకటకృష్ణ,పాపకంటి నరేష్, ఓర్సు శ్రీను ,మెరుగు ముత్తయ్య, తాటికొండ సంజ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారం ప్రారంభించిన తాండ్ర వినోద్ రావు

**- బిఆర్ఎస్ ను విడి బిజెపి లోకి చేరిన యువకులు**



**కొణిజర్ల ఏప్రిల్ 10 ప్రజాజ్యోతి:** కొణిజర్ల గ్రామములోని శివాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు తిప్పతి మల్లికార్జున్ ఆధ్వర్యంలో కంభం పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ప్రత్యేక పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తాండ్ర వినోద్ మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఖమ్మం ప్రజలకు ఉండాలని అన్నారు. బీ ఆర్ ఎస్ కు చెందిన పలువురు ముఖ్య నేతలు తాండ్ర వినోద్ కుమార్ సమక్షంలో బీజేపీ లో చేరారు. చల్లా శ్రీకాంత్, చల్లా నాగరాజు, పెనుగొండ నాగార్జున, సముద్రాల నర్సింహారావు, చల్లా కనకరావు, ఉమేష్ యాదవ్, తదితర నాయకులకు వినోద్ రావు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనకు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలోకి వారు చేరామని ఈ సందర్భంగా తెలిపారు. కేంద్రంలో నరేంద్రమోదీ ఉపాధి హామీ కూలీలకు 200 రూపాయల నుండి 300 పెంచిన విషయాన్ని వారికి తెలియజేసారు. మండుటెండలో వారందరు పనులు చేయడం చూసి ఆయన వారందరికీ మజ్జిగ అందజేశారు.చిన్న గోపతి గ్రామములోని మిర్చి పండించే వ్యవసాయ కూలీలను కలిశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ గారు మహిళలకు ఇస్తున్న వివిధ పథకాల గురించి వారికి ఆయన తెలియజేసారు. అనంతరం, ఆనంతారం గ్రామంలో పర్యటన సాగింది. మహిళలు పెద్దఎత్తున మంగళహారతులతో జై శ్రీరామ్ జై శ్రీరామ్ నినాదాల నడుమ ఘన స్వాగతం పలికారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలు ధర్మానికి అధర్మానికి మధ్య జరిగే యుద్ధమని, 500 సంవత్సరాల స్వప్నాన్ని నెరవేరుస్తూ అయోధ్యలో బాల రాముడి మందిరం మన నరేంద్రమోదీ నిర్మించారని ఆయన అన్నారు. తనకి ఓటు వేస్తే నరేంద్ర మోడీ కి ఓటు వేసినట్టే అని ఆయన తెలియజేసారు. గ్రామస్థులతో కలిసి అక్కడి శ్రీ రాముడి గుడికి వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు. మే 13 వ తేదీన జరిగే ఎన్నికల్లో అందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన గ్రామస్థులను కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అసెంబ్లీ ఇంచార్జ్ రుక్మరావు , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్ , జిల్లా కార్యదర్శి బండారు నరేష్ , అసెంబ్లీ కన్వీనర్ ల్లూరి కోటేశ్వరరావు , మండల ప్రధాన కార్యదర్శి తుప్పతి నరేష్, కొల్లి సుధాకర్ ఉన్నారు.